## బడి పిలుస్తోంది - 1

పల్లవి : పిలుస్తోంది పిలుస్తోంది
మన బడి పిలుస్తోంది ..పిలుస్తోంది..
నిన్ను నన్ను రమ్మంది
విద్య నేర్చుకొమ్మంది ..నిన్ను.. ..పిలుస్తోంది..

చరణం: పుస్తకాలు ఉచితంగా ఇస్తారని చెప్పింది
యూనిఫాము ఉచితంగా ఇస్తారని రమ్మంది ..పుస్తకాలు..
నాణ్యమైన ఉచిత విద్య నేర్చుకొమ్మని అడిగింది
ప్రయోగాలు ప్రాజెక్టులు నిర్వహించ పిలిచింది ..నాణ్యమైన..
బడి పిలుస్తోంది ..... ..2..
మన బడి పిలుస్తోంది .... ..2.. ..పిలుస్తోంది..

చరణం: మధ్యాహ్నం భోజనము కల్పించాం అంటోంది
గ్రంథాలయ పుస్తకాలు చదువ నిన్ను రమ్మంది ..మధ్యాహ్నం..
ప్లే గ్రౌండులో ఆటలాడ గెంతులేస్తు రారంది
నృత్య గీతాలతో అలరించ పిలచింది ..ప్లే గ్రౌండు..
బడి పిలుస్తోంది ..... ..2..
మన బడి పిలుస్తోంది .... ..2.. ..పిలుస్తోంది..

చరణం: విద్య కోసం వృథాగా డబ్బు ఖర్చు వద్దంది
ఎన్నొ ఉచిత పథకాలు వినియోగించుకొమ్మంది ..విద్య కోసం..
బడి ఈడు పిల్లలను బడిలో చేర్చమన్నది
వారి భవిత కోసం బంగారు బాట వేయమంది ..బడి ఈడు..
బడి పిలుస్తోంది ..... ..2..
మన బడి పిలుస్తోంది .... ..2.. ..పిలుస్తోంది..

**రచన**
**వి.నాగమూర్తి**

## బడి పిలుస్తోంది - 2

పల్లవి : పిలుస్తోంది పిలుస్తోంది
మన బడి నిన్ను నన్ను పిలుస్తోంది **..పిలుస్తోంది..**

చరణం : ఉచిత విద్య కాణాచి - నాణ్య విద్య నిలయము ..ఉచిత..
ప్రతి క్లాసుకి తరగతి గది - ప్రతి విషయపు టీచరు ..ప్రతి క్లాసు..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. **..పిలుస్తోంది..**

చరణం : ప్రయోగాల పద్ధతులు - ప్రాజెక్టుల పని అమలు ..ప్రయోగాల.
వేల పుస్తకాలు గల - అతి పెద్ద గ్రంథాలయం ..వేల..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. **..పిలుస్తోంది..**

చరణం : ఉచిత పుస్తకాలు మరియు - ఉచిత యూనిఫాములు ..ఉచిత..
ఉపకార వేతనాలు - ఉచిత బస్సు పాసులు ..ఉపకార..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. **..పిలుస్తోంది..**

చరణం : ఉచిత మధ్యాహ్నపు - భోజన సదుపాయం ..ఉచిత..
ఆట పాటల తోటి - సహ పాఠ్య కార్యక్రమం ..ఆట..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. **..పిలుస్తోంది..**

చరణం : నాణ్యమైన భోదన ఉన్న - గవర్నమెంటు పాఠశాల ..మంచి..
వసతులన్ని మెండుగా - నిండి ఉన్న పాఠశాల ..వసతు..
మన బడియే మన బడియే మన బడియేలే ..2.. **..పిలుస్తోంది..**

చరణం : తల్లులార తండ్రులార - మీ పిల్లలనందరిని ..తల్లులార..
ప్రభుత్వ పాఠశాలల్లో - చేర్పించండి ..ప్రభుత్వ..
పిల్లలార పిన్నలార - మీరంతా రారండి
ప్రభుత్వ పాఠశాలల్లో - చేరండి చేర్పించండి ..పిల్లలార..

పల్లవి : పిలుస్తోంది పిలుస్తోంది
మన బడి నిన్ను నన్ను పిలుస్తోంది **..పిలుస్తోంది..**

**రచన**
**వి.నాగమూర్తి**

## బడి పిలుస్తోంది - 3

పల్లవి : వినరా వినరా విద్యార్థి - వింటే నీకు మేలు కలుగును ..వినరా..
చరణం : ప్రభుత్వ పాఠశాలల్లో - ఉన్నాయెన్నో సౌకర్యాలు ..ప్రభుత్వ..
ఇస్తారు ఉచితంగా - పుస్తకాలు యూనిఫాములు ..వినరా..

చరణం : విద్యలోన నాణ్యత ఉంది .... ఉంది ఉంది .. ఉంది ఉంది
బోధనలో మెళకువ ఉంది .... ఉంది ఉంది .. ఉంది ఉంది
విద్యలోన నాణ్యత ఉంది - బోధనలో మెళకువ ఉంది
ప్రయోగాలు ప్రాజెక్టులు - అమలు పరిచే వీలుంది ..వినరా..

చరణం : హస్తకృతో అనుసంధానం .... అనుసంధానం .. అనుసంధానం
లేకుంటే బస్సు పాసులు .... బస్సు పాసులు .. బస్సు పాసులు
హస్తకృతో అనుసంధానం - లేకుంటే బస్సు పాసులు
ఉచిత మధ్యాహ్న భోజనం - అందమైన గ్రంథాలయము ..వినరా..

చరణం : వేల కొలది డబ్బులు పోసి .... డబ్బులు పోసి .. డబ్బులు పోసి
చదవాల్సిన అవసరమేమి .... అవసరమేమి .. అవసరమేమి
వేల కొలది డబ్బులు పోసి - చదవాల్సిన అవసరమేమి
ఉచితంగా మంచి విద్యను - నేర్చుకునే వీలుంది ..వినరా..

**రచన**
**వి.నాగమూర్తి**

## బడి పిలుస్తోంది - 4

పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
చెవులు మూసుకుని వింటావేందిరో ఒరే నాయనా ..గవర్నమెంట్..

చరణం : ఇక్కడ చదువేం చెప్తారనుకుని
ఎక్కడెక్కడో చేరుస్తుంటరు ..2..
బస్సులెక్కి దర్జాగ పోతరు
బ్యాగులే మోతగ మోస్తుంటరు ..2..
వేలకు వేలు ఖర్చు పెడ్తరు
వేళకు భోజనమసలు చేయరు ..2..
కొత్తది వింతగ కనబడుతుంటది
పాతే ఒక రోతవ్వుతుంటది ..2.. హెయ్
అంతకు మించిన చదువే చెబుతరురో మా ప్రభుత్వ బడిలో
అంతకంతకు ఎదిగే పోతవురో మా ప్రభుత్వ బడిలో ..అంతకు.
..గవర్నమెంటు..

చరణం : బస్సులో తిరగను గంటలు పోతయి
చదువులు మొత్తం సతమతమవుతవి ..2..
రుద్దుడు రుబ్బుడు చదువులే అవి
రోజంతా తల తిరుగుడే మరి ..2..
టెక్నోలన్నీ టెక్కులవుతవి
సోషల్ మోవ్‌మెంట్ సప్పబడతది ..2..
ఆటలు పాటలు అటకెక్కుతయి
నైపుణ్యాలు నీరుగారతయి ..2.. హెయ్
అందుబాటైన నాణ్యత విద్యేరో మా ప్రభుత్వ బడిలో
అనుభవం తోటి అందే చదువేరో మా ప్రభుత్వ బడిలో ..అందు..
..గవర్నమెంటు..

చరణం : ఆడపిల్లలకు ఖర్చు చేయడం
ఎందుకనుకుని ఈడకు పంపుతరు ..2..
అబ్బాయిలను అందలమెక్కించి
ఆవూరు ఈవూరంపుతుంటరు ..2..
డబ్బుల స్కూళ్ళు టాపులు చెప్తవి
పర్సెంటేజీలు పక్కనెడతవి ..2..
ఫలితాలొస్తే ముందుండేది
మా బడి పిల్లలే తెలుసుకోండయా ..2.. హెయ్
దూరపు కొండలు నున్నగ కనబడురో ఒరే నాయనా
జేబులు గుల్లై చతికిల బడతరురో ఒరే నాయనా

పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
ఉచితంగా చదువందిస్తుందిరో ఒరే నాయనా
పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
బడి పిలుస్తోంది బడి పిలుస్తోంది

**రచన**
**వి.నాగమూర్తి**

## బడి పిలుస్తోంది - 5

పల్లవి : అన్నో పిలచింది - మన బడి నిన్ను పిలచింది
- అన్నో పిలచింది
అన్నా నిన్ను పిలచింది - మీ పిల్లల చేర్చమంది అన్నోయ్..
అన్నా నిన్ను పిలచింది - మీ పిల్లల చేర్చమంది
మంచి విద్య అందించి - భావి బాటలు వేయమంది ..అన్నో..
చరణం : పైసా ఖర్చు లేదు లేదు - పైగా ఇస్తరు పుస్తకాలు ..పైసా..
యూనిఫాములు బస్సు పాసులు- ట్రాన్స్‌పోర్టు ఛార్జిలిస్తరు .యూనిఫాము..
నాణ్యమైన ఉచిత విద్యను - నేర్పుతోడ అందిస్తరు ..అన్నో..
చరణం : ఆటలంటరు పాటలంటరు - పాఠాలతో కలిపి చెప్తరు ..ఆట..
ప్రాజెక్టులు అప్పగిస్తరు - ప్రయోగాలు చేయిస్తరు ..ప్రాజెక్టులు..
మెలకువగా జీవించే - మెళకువలను నేర్పిస్తరు ..అన్నో..
చరణం : చదువు సంధ్య చక్కగ జెప్తరు - మంచి భోజనమందిస్తరు ..ఆట..
గవర్నమెంటు పాఠశాల్లో - ఘనమైన బోధజేస్తరు ..ప్రాజెక్టులు..
ప్రతిభకు పట్టం గట్టి - స్కాలర్ షిప్ మంజూరు చేస్తరు ..అన్నో..

**రచన**
**వి.నాగమూర్తి**